## మా జోలికొస్తే ఊరుకోం: అమెరికాకు పుతిన్ తీవ్ర హెచ్చరిక

తమపై అమెరికా విధించిన కొత్త ఆంక్షలను ఒకవైపు తేలిగ్గా తీసుకుంటూనే, మరోవైపు తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్. ఆంక్షల వల్ల తమ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదని స్పష్టం చేసిన ఆయన, ఒకవేళ తమపై క్షిపణులతో దాడి చేసే సాహసం చేస్తే మాత్రం ప్రతిస్పందన చాలా తీవ్రంగా ఉంటుందని అమెరికాను హెచ్చరించారు.రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలు- రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా బుధవారం ఆంక్షలు విధించింది. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత రష్యాపై ఆంక్షలు విధించడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో గురువారం పుతిన్ మీడియాతో మాట్లాడారు. "ఈ ఆంక్షలు కచ్చితంగా తీవ్రమైనవే. వాటి వల్ల కొన్ని పరిణామాలు ఉంటాయి. కానీ, మా ఆర్థిక వ్యవస్థను గణనీయంగా ప్రభావితం చేయలేవు" అని ఆయన అన్నారు. ఇది ఒక స్నేహపూర్వక చర్య కాదని, ఇప్పుడిప్పుడే మెరుగుపడుతున్న రష్యా-అమెరికా సంబంధాలను ఇది దెబ్బతీస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తన పదవీకాలం ప్రారంభంలో రష్యాతో సత్సంబంధాలు నెరపాలని ట్రంప్ ప్రయత్నించారు. అయితే, కాల్పుల విరమణకు పుతిన్ అంగీకరించకపోవడంతో ట్రంప్ అసహనానికి గురయ్యారు. పుతిన్‌తో బుడాపెస్ట్‌లో జరగాల్సిన శిఖరాగ్ర సమావేశం కూడా రద్దు కావడంతో ఆయన సహనం కోల్పోయి తాజా ఆంక్షలకు ఆదేశించారు.అయితే, ఆంక్షలు విధించినప్పటికీ చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని పుతిన్ సంకేతాలిచ్చారు. "వివాదాలు, ఘర్షణల కంటే చర్చలే మేలు. మేం ఎప్పుడూ చర్చల కొనసాగింపునే కోరుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, ఉక్రెయిన్ కోరుతున్నట్లు అమెరికా టోమాహాక్ క్షిపణులతో తమపై దాడి చేస్తే మాత్రం తమ ప్రతిస్పందన చాలా బలంగా, తీవ్రంగా ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## ఇజ్రాయెల్‌ను మేమే రక్షించుకుంటాం.. అమెరికాపై ఆధారపడం

ఎలాంటి ముప్పు ఎదురైనా ఇజ్రాయెల్ స్వయంగా ఎదుర్కొంటుందని ఆయన స్పష్టంగా తెలిపారు. ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అంటూ వ్యాఖ్యలు చేశారు.గాజా కాల్పుల విరమణ ఒప్పందం పురోగతిపై చర్చించేందుకు బుధవారం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో నెతన్యాహు సమావేశమయ్యారు. వాన్స్-నెతన్యాహు సమావేశంలో గాజా పరిస్థితి, హమాస్ కార్యకలాపాలు, యుద్ధానంతర పునరావాసం, అంతర్జాతీయ సాయంపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ క్రమంలో నెతన్యాహు మాట్లాడారు. గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరిస్తే భవిష్యత్తులో ఆ ప్రాంతం నుంచి ఉద్భవించే భద్రతా ముప్పులకు ఇజ్రాయెల్ సమాధానం చెప్పే అవకాశాలు తగ్గిపోతాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ భద్రతను కాపాడేది ఇజ్రాయెల్ మాత్రమే. మేము ఇతర దేశాలపై ఆధారపడలేం అని స్పష్టం చేశారు. గాజా యుద్ధం తరువాత భవిష్యత్తు పరిపాలనపై అంతర్జాతీయ వర్గాలు వివిధ ప్రతిపాదనలు చేస్తుండగా నెతన్యాహు వ్యాఖ్యలు కీలకంగా మారాయి.అంతకుముందు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, నెతన్యాహు కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## బాలకృష్ణపై జగన్ వ్యాఖ్యలు సరికాదు

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. జగన్ మోహన్ రెడ్డి ఏపీ అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. సహచర శాసనసభ్యుడు గురించి జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని సూచించారు. బాలకృష్ణ గురించి అభ్యంతరకరంగా జగన్ ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. బాలకృష్ణ బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు మంత్రి కొలుసు పార్థసారథి.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరూ తెచ్చారో ప్రజలకు తెలుసునని అన్నారు. 2020లో అదానీ..డేటా సెంటర్ ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ కంపెనీ పారిపోయిందని విమర్శించారు. జగన్ హయాంలో ఎందుకు డేటా సెంటర్ పెట్టలేదని నిలదీశారు. ఇవాళ(శుక్రవారం) ఏపీ సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడారు.గత జగన్ ప్రభుత్వం పేదలకి సెంటు భూమి ఇచ్చిందని.. కానీ అవి నివాస యోగ్యానికి పనికి రానివని మంత్రి పార్థ సారథి ఫైర్ అయ్యారు. లే అవుట్లు ప్రారంభం కాని చోట వాటిని రద్దు చేసి 2, 3 సెంట్లని తమ ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు. ఇంకా నిర్మాణం పూర్తి చేసుకోని చోట ఉన్నవారికి 2,3 సెంట్లు కేటాయించాలని నిర్ణయించామని వివరించారు. ఈ ప్రక్రియని మరోసారి ముందుకు తీసుకెళ్తామని చెప్పుకొచ్చారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే విషయంపై కూడా చర్చించామని అన్నారు. ఈ విషయంలో నెలకొన్న సమస్యలని అధిగమించి ముందుకెళ్తామని మంత్రి పార్థ సారథి పేర్కొన్నారు.

## రూ.79,000 కోట్ల ఆయుధాల సేకరణకు కేంద్రం ఓకే

న్యూఢిల్లీ: అత్యాధునిక ఆయుధాలు, సైనిక ఉపకరణాలతో త్రివిధ దళాలను మరింత బలోపేతం చేసే చర్యల్లో భాగంగా రక్షణ శాఖ మరో భారీ ప్రతిపాదనకు పచ్చజెండా ఊపింది. మొత్తంగా రూ.79,000 కోట్ల విలువైన ఆయుధాలు, మిలటరీ హార్డ్‌వేర్ కొనుగోలుకు సంబంధించిన సమీకరణ ప్రతిపాదనకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలోని రక్షణ కొనుగోళ్ల మండలి తమ సమావేశంలో ఆమోదముద్ర వేసింది. నాగ్ క్షిపణులు, బహుళచర ఆయుధ నౌకలు, ఎలక్ట్రానిక్ సహిత ఇంటెలిజెన్స్, నిఘా వ్యవస్థలను సైతం కొనుగోలుచేయనున్నారు. సైనిక హెలికాప్టర్లు, యుద్ధ ట్యాంక్‌లు, ఆయుధాలు, సైనిక బలగాలను తరలించేందుకు ఉపయోగించే ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్(ఎల్‌పీడీ), 30 ఎంఎం నావల్ సర్ఫేస్ గన్స్(ఎన్ఎస్‌జీ), అడ్వాన్స్‌డ్ లైట్ వెయిట్ టార్పెడో(ఏఎల్‌డబ్ల్యూటీ), ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ సిస్టమ్‌తోపాటు 76 ఎంఎం సూపర్ ర్యాపిడ్ గన్ మౌంట్ ఆయుధం కోసం మందుగుండును కొనుగోలుచేయనున్నారు. ఆర్మీ, వాయుసేన తరహాలో ఇకపై నావికాదళం సైతం భూతల, గగనతలాల్లో ఆపరేషన్లు చేసేలా ఎల్‌పీడీలను సమీకరించి నేవీకి అందజేయనున్నారు. కనీసం నాలుగు ఎల్‌పీడీలను సమీకరించనున్నారు. ఏఎల్‌డబ్ల్యూటీను రక్షణపరిశోధనాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ)లోని నేవల్ సైన్స్, టెక్నాలజికల్ ల్యాబరేటరీ దేశీయంగా తయారుచేసింది. ఎన్ఎస్‌జీతో సముద్రజలాల్లో చిన్నపాటి అత్యయక సేవల్లో పాల్గొనవచ్చు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారీ స్థాయిలో ఆయుధాల సమీకరణ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేయడం ఇది రెండోసారి కావడం విశేషం.

## ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు.కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ మాఫియా రాజ్యం..

మారిందని, సీఎం రూ.వేల కోట్లు పోగేసుకుంటుంటే తాము వందల కోట్లయినా సంపాదించొద్దా.. అంటూ మంత్రులు పోటీ పడుతున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో గురువారం హైదరాబాద్ యూత్ కరేజ్ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త సల్మాన్‌ఖాన్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో కేసీఆర్‌లాంటి సెక్యులర్ నేత ఎవరూ లేరని ప్రశంసించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తోందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర సచివాలయం వరకు ఇదేతీరు కొనసాగుతోందన్నారు. మంత్రుల మధ్య అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ వంటివి.. కాంగ్రెస్ ఇంటి పంచాయితీలుగా మారాయన్నారు. ఇంత బహిరంగంగా దేశచరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. పొంగులేటి తమ టెండర్లలో తలదూర్చారని ఓ మంత్రి కుమార్తె ఆరోపించారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రోద్బలంతో ఆయన అనుచరుడు రోహిన్‌రెడ్డి ఓ పారిశ్రామికవేత్త నెత్తిన గన్నుపెట్టి బెదిరించారంటూ ఆమె చేసిన ఆరోపణలపై రేవంత్‌రెడ్డికి సిగ్గుంటే స్పందించాలన్నారు. మంత్రి కూతురు ఆరోపణలుచ్చేస్తే ఆ మంత్రిని తొలగించలేని బలహీనమైన ఇలాంటి సీఎంను ఇప్పటివరకు చూడలేదన్నారు. దావూద్ ఇబ్రహీంలాంటి ఈ సీఎంను తరిమేస్తేనే తెలంగాణకు పట్టిన శని పోతుందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. భాగస్వాములైతే, గతంలో మాదిరిగానే జైలుకు వెళ్లాల్సివస్తుందని అధికారులను హెచ్చరించారు.

## బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

కర్నూలు బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ఈ ఘటన విచారకరమని పేర్కొన్నారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. మృతులకు సంతాపం ప్రకటించారు.ప్రధాని మోదీ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధాని కార్యాలయం.. మృతుల కుటుంబాలకు రెండు లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అలాగే, క్షతగాత్రులకు 50వేల తక్షణ సాయం ఇవ్వనున్నట్టు తెలిపింది.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు.. నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు

ఈ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లోనూ బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్రావెల్స్ యాజమాన్యాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రమాదానికి గురైన బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే తదుపరి టెక్నాలజీ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, యూఏఈలో ఆయన 12 ప్రముఖ టెక్ కంపెనీల ముఖ్య కార్యనిర్వహణాధికారులతో (సీఈఓ) ఒక ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. "ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఇప్పటికే విశాఖపట్నాన్ని ఎంచుకుంది, మరి మీ సంగతేంటి?" అంటూ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.జీ42ఏఐ సంస్థ ఇండియా సీఈఓ మనుకుమార్ జైన్ ఏర్పాటు చేసిన ఈ నెట్‌వర్కింగ్ లంచ్, రౌండ్‌టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న పురోగామి విధానాలను, పరిశ్రమల స్థాపనకు అందిస్తున్న వేగవంతమైన అనుమతుల గురించి సీఈఓలకు వివరించారు. రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలను, టెక్నాలజీ రంగంలో ఉన్న అపార అవకాశాలను ఆయన వారికి తెలియజేశారు.అనంతరం, త్వరలో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాల్సిందిగా సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేరుపేరునా ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా లభించే అవకాశాలను స్వయంగా పరిశీలించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణాన్ని కల్పించడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటనలో భాగంగా అబుదాబిలో కీలక పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. పర్యటన రెండో రోజున ఆయన వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో విడివిడిగా భేటీ అయి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరించారు. ముఖ్యంగా ఇంధన, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆయన వారిని ఆహ్వానించారు.యూఏఈలోని రెండోరోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అబుదాబిలోని వివిధ పారిశ్రామికవేత్తలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏయే ప్రాంతాలు అనుకూలంగా ఉంటాయనే అంశాలను పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. అపెక్స్ ఇన్వెస్ట్మెంట్స్, మస్దార్, అగ్తియా గ్రూప్, లులు గ్రూప్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులతో సీఎం చంద్రబాబు విడివిడిగా భేటీ అయ్యారు. ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని అపెక్స్ ఇన్వెస్టిమెంట్ ఛైర్మన్ ఖలీఫా ఖౌరీ, మస్దార్ సీఈఓ మొహమ్మద్ జమీల్ అల్ రమాహీని ముఖ్యమంత్రి కోరారు. విశాఖలో అతి పెద్ద గూగుల్ డేటా సెంటర్ వస్తున్న నేపథ్యంలో గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టామని అపెక్స్, మస్దార్ సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. ఈ క్రమంలో బ్యాటరీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులపై అపెక్స్ ప్రతినిధులు చర్చించారు. సూపర్ కెపాసిటర్స్ రంగంలో పేరొందిన అపెక్స్ సంస్థను ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు సూపర్ కెపాసిటర్ ఉత్పత్తులను

## 'ప్రజల వద్దకు వెళ్లి ఆ విషయం చెప్పండి చాలు'

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పై కేసీఆర్ వారితో చర్చించారు.ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలపై చర్చించారు. మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజల వద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలతో కేసీఆర్ పునరుద్ఘాటించారు.నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్‌లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపు కోసం కృషి చేయాలని నేతలకు కేసీఆర్ సూచించారు.మాగంటి సునీత భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత సూచించారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న తరుణంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ షీటర్‌కు టికెట్ ఇచ్చిందని తీవ్రంగా ఆరోపించిన ఆయన, విజ్ఞులైన జూబ్లీహిల్స్ ప్రజలు అతడిని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నిక హైదరాబాద్ నగర ప్రజల తెలివితేటలకు, విజ్ఞతకు ఒక కఠిన పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలను ఉద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. "కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం గుల్లగా మారింది. శాంతిభద్రతలకు మారుపేరైన హైదరాబాద్‌లో ప్రశాంత వాతావరణం కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. మా పదేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్ వచ్చాక కనుమరుగయ్యాయి" అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలన గురించి ప్రజలకు మరింతగా వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ ఉప ఎన్నిక ఫలితం రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేసీఆర్ జోస్యం చెప్పారు. "జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే, ఆ గెలుపు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగుతుంది. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారనే సంకేతాలు వెళతాయి. ఈ ఉప ఎన్నికలో మన విజయం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీషీటర్‌ను పోటీలో నిలబెట్టి ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టింది. కాంగ్రెస్ ప్రచారంలో రౌడీషీటర్లు పాల్గొంటూ కత్తులు, కటార్లతో ఇప్పుడే వీరంగం వేస్తున్నారు. రౌడీలను గెలిపిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇజ్జత్ (గౌరవం) ఉంటుందా? రౌడీషీటర్‌గా పేరున్న కాంగ్రెస్ అభ్యర్థి పొరపాటున గెలిస్తే నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉంటుంది. రౌడీషీటర్ కుటుంబం నుంచి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించి నియోజకవర్గ గౌరవంతోపాటు హైదరాబాద్‌లో శాంతిభద్రతలను ఓటర్లు కాపాడుకుంటారనే నమ్మకం ఉంది'అని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్నారు. ప్రజలతో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలనపై అవగాహన కల్పించి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీ సాధించేలా కష్ట పడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఎర్రవల్లి నివాసంలో గురువారం కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. సుమారు మూడు గంటలపాటు సాగిన సుదీర్ఘ సమావేశంలో పార్టీ అభ్యర్థి గెలుపు, భారీ మెజారిటీ సాధన కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ఎత్తుగడలు, కార్యాచరణపై కేసీఆర్ దిశా నిర్దేశం చేశారు.

ప్రభుత్వ పెద్దలను గల్లా పట్టి నిలదీయాలి

ఓట్ల కోసం వచ్చే ప్రభుత్వ పెద్దలను గల్లాపట్టి నిలదీయాలని ప్రజలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. 'రాష్ట్రంలో దిగజారిన ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి నిలిచిపోవడం గురించి ఇంటింటికీ తిరిగి వివరించండి. హైడ్రా పేరిట బుల్డోజర్లను పేదల గుడిసెల మీదికి పంపి నిలువ నీడ లేకుండా చేస్తున్న ప్రభుత్వ పెద్దలను ఓటు కోసం వస్తే గల్లా పట్టి నిలదీయాలి. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో మానవీయ కోణంలో అమలు చేసిన కేసీఆర్ కిట్ నుంచి కళ్యాణలక్ష్మి వరకు పథకాలు నిలిచిపోవడానికి కారకులైన కాంగ్రెస్ నేతలను ప్రజలు ప్రశ్నించాలి. కరోనాతో పాటు పెద్దనోట్ల రద్దుతో సంభవించిన ఆర్థిక సంక్షోభాన్ని కూడా తట్టుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం, కానీ, రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిలో ఆర్థిక సంక్షోభంలోకి నెడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో అసహ్యం, ఏహ్య భావం నిండివుంది. ప్రజల చేతిలో పైసలు ఆడక పరేషాన్‌లో ఉన్నారు. రెండేళ్లు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఖతం చేసింది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీయే అని తెలంగాణ సమాజం స్పష్టతతో ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపును ప్రజలు ఎప్పుడో ఖాయం చేశారు. భారీ మెజారిటీ సాధించేలా ప్రజలతో కలిసి పనిచేయడం మీ బాధ్యత'అని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు. రాష్ట్రానికైనా, కుటుంబానికైనా పతారా (పరపతి) ఉంటేనే అతార (డిమాండ్) పెరుగుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ గురించి ప్రజలు ఆలోచించడం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఒక చార్టును తయారు చేసుకుని ప్రజల్లోకి వెళ్లి, తాము అందుబాటులో ఉంటామని భరోసా ఇవ్వాలని ఆదేశించారు.

## ఉద్యోగులను నడి రోడ్డుపై నిలబెట్టి వికృతానందం

అనేక డ్రామాలు చేస్తూ ఒక్క డీఏ ప్రకటించాడు.. ఆ ప్రకటనే తప్పు.. ఇంత వరకు డీఏ ఇచ్చింది లేదు. ఫస్ట్ దసరా అన్నాడు.. తరువాత నవంబర్ అన్నాడు.. తరువాత దీపావళి అన్నాడు.. దానికి పెద్ద బిల్డప్ ఇచ్చారు. వాళ్లకు రావాల్సింది నాలుగు డీఏలు ఉంటే ఒక్క డీఏకి ఉద్యోగులంతా సంబరాలు అంటూ ప్రచారం నడిపారు. జిమ్మిక్కులు చేశారు. చివరకు ఇచ్చిన ఒక్క డీఏ అరియర్స్‌ను ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత ఇస్తామని జీవోలో చెప్పారు. 3.5 లక్షల మంది పెన్షనర్లకు డీఆర్ అరియర్స్ రెండేళ్ల తర్వాత ఇస్తామని ప్రకటించారు. చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఉద్యోగులు కళ్లెర్ర చేస్తే ఆ జీవోలను సవరించారు. ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగులకు ఠంఛన్‌గా జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తామన్నాడు. ఎన్నికల తర్వాత అలా ఒక్క నెల మాత్రమే ఇచ్చాడు. ఇవాళ ఏ తేదీల్లో జీతాలు వేస్తారో తెలియడం లేదు. మా ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ పరిస్థితులు ఉన్నా.. ఏ రోజూ కూడా ఉద్యోగుల జీతాల విషయంలో ఇబ్బందులు పడే పరిస్థితి తేలేదు. మా పరిస్థితుల్లో చంద్రబాబు ఉండి ఉంటే.. రాష్ట్రం కోవిడ్‌తో అతలాకుతలం అయిపోయింది.. మీరు రెండు నెలలు జీతాలు వదిలేసుకోండి.. రాష్ట్రం కోసం కాంట్రిబ్యూట్ చేయండ(విరాళంగా ఇవ్వండి)ని పిలుపునిచ్చేవాడు కచ్చితంగా. మేము అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఐఆర్ ఇచ్చాం. ఉద్యోగుల జీతాలు పెంచాం. 2019 మే 30న ప్రమాణ స్వీకారం చేస్తే.. జూన్ 8న 27 శాతం ఐఆర్ ఇచ్చాం. జూలై 1 నుంచి అమలుచేశాం. అది ఉద్యోగస్తులపట్ల మాకున్న కమిట్‌మెంట్. మా ప్రభుత్వ హయాంలో 52 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశాం. కాంట్రాక్టు ఉద్యోగస్తులను కూడా రెగ్యులరైజ్ చేయడం మొదలు పెట్టాం. 10,117 మందిని గుర్తించాం. వీళ్లలో 3,400 మందిని రెగ్యులరైజ్ చేశాం. మిగిలిన వారిని కూడా రెగ్యులరైజ్ చేసేందుకు సిద్ధం చేసినప్పటికీ ఎన్నికల కోడ్ వల్ల చేయలేకపోయాం. వాళ్లను ఇప్పుడు చంద్రబాబు రెగ్యులరైజ్ చేయడంలేదు. కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇచ్చి జీతాలు పెంచడమే కాదు.. వారికి ప్రతినెలా 1వ తేదీన జీతాలు ఇచ్చేలా మేము సర్క్యులర్ జారీ చేశాం. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాన్ని దోచుకునే అరాచక విధానాలకు స్వస్తి పలికి, దళారీ వ్యవస్థను తీసేసి వాళ్ల బతుకులు మార్చాలనే ఉద్దేశంతో అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ (ఆప్కాస్)ను ఏర్పాటుచేసి లక్ష మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెలా 1వ తేదీన జీతాలు వచ్చేటట్టుగా మేలు చేశాం. ఈ రోజు ఆప్కాస్‌ను చంద్రబాబు నీరుగారుస్తున్నారు. చివరికి ఆలయాల్లో శానిటేషన్ కాంట్రాక్టు పనులను చంద్రబాబు బంధువు భాస్కరనాయుడుకు అప్పగించారు. మా హయాంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు పెంచాం. మేము రాక ముందు ఏడాదికి వారి వేతనాలు రూ.1,100 కోట్లు ఉండగా.. మేము అధికారంలోకి వచ్చాక ఏడాదికి రూ.3,300 కోట్లు చెల్లించాం. ఇప్పుడు చంద్రబాబు సచివాలయాల ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, ఆప్కాస్ వల్ల జీతాలు ఇవ్వడం కష్టంగా ఉందని కొత్త కొత్త స్టోరీలు చెబుతున్నారు. అంటే 52 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులతో పాటు లక్ష మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, లక్షా 35 వేల మంది సచివాలయ ఉద్యోగులపై ఆయన కన్ను పడింది. వీళ్లను క్లీన్ చేస్తే మిగిలిన వారిని కూడా నెమ్మదిగా తప్పించేయొచ్చన్నది చంద్రబాబు ఆలోచన. ఎన్నికల్లో తీపి తీపి మాటలతో ఉద్యోగులకు అరచేతిలో వైకుంఠం చూపించిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వారిని మోసం చేసి నడిరోడ్డున నిలబెట్టి వికృతానందం పొందుతున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలు, సమస్యల పరిష్కారంలో కుప్పిగంతులు, పిల్లి మొగ్గలు వేస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రబాబు ప్రచారంలో పీక్.. వాస్తవాలు చాలా వీక్' అనడానికి ఉద్యోగులకు ఇచ్చిన డీఏనే ఉదాహరణ అంటూ ఎత్తిచూపారు.

## ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమైంది.ఈ ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ ఘటనలో ఇప్పటికే 10 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరంగా పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వం తరపున సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు దుర్ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు (**DD01N9490**) హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో ఓ బైకును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తానికి విస్తరించడంతో భారీగా అగ్నికీలలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. అంతా నిద్రిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న 42 మందిలో 19 మంది సజీవదహనమయ్యారు.మిగతా ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ నుంచి బయటపడ్డారు. సమాచారం పోలీసులు, ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. ప్రమాదం తర్వాత ఘటనా స్థలం నుంచి ట్రావెల్స్ బస్సు డ్రైవర్, సిబ్బంది పరారయ్యారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. అగ్నిప్రమాదం జరగడంతో జాతీయర రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున పెను విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురై మంటల్లో చిక్కుకోవడంతో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకర సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన నివారణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు సమీపంలో ఎదురుగా వస్తున్న ఓ బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ క్రమంలో అదుపుతప్పిన బైక్ నేరుగా బస్సు ఇంధన ట్యాంక్‌ను తాకడంతో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే బస్సు మొత్తం అగ్నికీలలు వ్యాపించడంతో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు బయటకు వచ్చే అవకాశం కూడా లేకుండా పోయింది. ఈ దుర్ఘటనలో 20 మందికి పైగా ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## బస్సు ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి

సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని, మృతుల సంఖ్య పెరగకుండా క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి సూచించారు. మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రమాద ఘటన పై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇక ప్రస్తుతం కర్నూల్ బస్ ప్రమాదంలో మృత దేహాలను ఫోరెన్సిక్ నిపుణులు గుర్తించే పనిలో ఉన్నారు. బస్సులో మొత్తం 42 మంది ప్రయాణించగా 19మంది ప్రాణాలతో బయటపడినట్టు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' వేదికగా స్పందించారు.కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని షర్మిల పేర్కొన్నారు. ప్రమాదంలో ప్రయాణికులు సజీవదహనం కావడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని షర్మిల సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించి, మృతుల సంఖ్య పెరగకుండా చూడాలని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా, ఈ ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 19 మంది సురక్షితంగా ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో ఫోరెన్సిక్ నిపుణులు వాటిని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు తాను చేపట్టనున్న 'జాగృతి జనం బాట' యాత్రకు ముందు ఆమె ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.నిన్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రంగా 'జాగృతి జనం బాట' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర నాలుగు నెలల పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల్లో కొనసాగుతుందని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు విద్యావంతులు, రైతులు, కూలీలు, విద్యార్థులు, మహిళలు, యువతతో సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటానని పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి





టంగుటూరు :( ప్రజలకు చేరువ )
ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదని, ప్రజలు ఆరోగ్యంగా, సంతోషం గా ఉండాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం టంగుటూరు మండలం,తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు రూ.37.88 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతోషంగా ఉండాలని, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆర్థికంగా నష్ట పోరాదన్న ఉద్దేశ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికినీ ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. కొండపి నియోజకవర్గ పరిధిలో 71 మందికి 37 లక్షల 88 వేల రూపాయలు చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొండపి నియోజకవర్గంలో 996 మంది లబ్దిదారులకు 7 కోట్ల 95 లక్షల 53 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం అందించినట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. కొండపి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడం పట్ల ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నట్లు మంత్రి అన్నారు.

# టి.ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాలలో మూడవ విడత డిగ్రీ ప్రవేశాలు

కందుకూరు :( ప్రజలకి చేరువ)
టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాలలో డిగ్రీ కోర్సుల్లో మిగిలి పోయిన సీట్లకు గాను మూడవ విడత డిగ్రీ ప్రవేశాలు ప్రారంభమైనవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలియజేశారు.




దీనికి సంబంధిన షెడ్యూల్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది కనుక ఈ నెల 25 ,26 తేదీల్లో కళాశాలలో రిజిస్ట్రేషన్, 30వ తేదీ వెబ్ ఐచ్ఛికాల మార్పు, నవంబర్ 1న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లు పొందిన అభ్యర్థులు నవంబరు 4 లోపు కళాశాలలో చేరవలసి ఉంటుందని, డిగ్రీలో చేరదలచిన అభ్యర్థులు తమ ఒరిజినల్ సరిఫికెట్లతో కళాశాలకు విచ్చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ తెలియజేశారు.

# కోడిపందాల స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు


కనిగిరి : ప్రజలకు చేరువ



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కనిగిరి డిఎస్పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ఉత్తర్వుల మేరకు కనిగిరి ఎస్సై టి శ్రీరాంవారి సిబ్బందితో కలిసి ఉదయం 9 గంటల సమయంలో కనిగిరి మండలం తక్కెళ్ళపాడు గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3,640/- నగదుని, రెండు పందెంకోళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచునట్లు ఎస్సై తెలపడం అయినది

# ప్రైవేటు ట్రావెల్స్ ను తనిఖీ చేసిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్





పామూరు : (ప్రజలకి చేరువ)
ప్రయాణికుల భద్రత దృష్ట్యా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ శనివారం ప్రైవేట్ ట్రావెల్ పై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ ఎం భీమానాయక్ మాట్లాడుతూ నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్ పై చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు ప్రమాద సమయాల్లో ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు బస్సులలో ఉన్నాయా లేదా అనే అంశంపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. అత్యవసర సమయాల్లో సులభంగా తెరవడానికి వీలుండే అత్యవసర తలుపుల పనితీరును, అలాగే కిటికీల అద్దాలను బద్దలు కొట్టడానికి ఉపయోగించే గాజు బ్రేకర్లు ప్రతి బస్సులో అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. లగేజ్ కంపార్ట్మెంట్లలో మండే పదార్థాలు లేదా చట్టవిరుద్ధ వస్తువులు ఏవైనా రవాణా అవుతున్నాయని జాగ్రత్తగా పరిశీలించారు. బస్సు యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ లైసెన్స్ మరియు ఇతర అనుమతులను కూడా పరిశీలించడం జరిగింది. అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, గడువుముగిసిన అగ్నిమాపక పరికరాలను వినియోగించరాదని మరియు వాటిని ఉపయోగించే విధానము పూర్తీ స్థాయిలో తెలుసుకోవాలని డ్రైవర్స్ కు సూచించారు. తనిఖీల్లోడ్రైవర్లకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఉంచుకోవాలన్నారు. అలాగే, వెంటనే ఆ లోపాలను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో బస్సులను రోడ్లపై తిరగడానికి అనుమతించబోమని సిఐ భీమానాయక్ హెచ్చరించారు ఐ వాంట్ పామూరు ఎస్సై టి కిషోర్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ బస్సు కి తప్పిన పెను ప్రమాదంను

కొండేపి : ప్రజలకి చేరువ




గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కొండపి అనకర్లపూడి పూడి మధ్య అట్లేరు వాగు పక్కన రహదారి సరిగ్గా లేకపోవడంతో ప్రైవేటు స్కూల్ బస్ ఒక పక్కకు ఒరిగిపోవడం జరిగింది. బస్సులో దాదాపు 40 మంది విద్యార్థులు ఉండగా డ్రైవర్ చాకచక్యంతో స్పందించి పిల్లలను సురక్షితంగా బస్సు నుంచి కిందకి దించడంతో ఎవ్వరికి ఎలాంటి హాని జరగలేదు.

# ఘనంగా డాక్టర్ పెరుగు మురళి కృష్ణ నూతన గృహప్రవేశ వేడుకలు

కనిగిరి : ప్రజలకు చేరువ
ప్రముఖ డాక్టర్ మురళీకృష్ణ నూతన గృహప్రవేశ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు మొదటగా వేద పండితుల మంత్రోచ్చారణ ద్వారా అగ్నిగుండంలో హెూమం నిర్వహించడం జరిగింది తదుపరి వశిష్టవారులైన రమణాచార్యుల నియంత్రణలో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వారి సతీమణి హరిత వారిలో రమా సమేత సత్యనారాయణ స్వామి వ్రతం ద్వారా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వారంటే కనిగిరి నియోజకవర్గ లెవెల్ లో తెలియని వారు ఉండరు వైద్య వృత్తి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మంచి దిట్ట వెలిగండ్ల మండలం వెద్దలచెరువు గ్రామానికి చెందిన మురళీకృష్ణ తల్లి పెరుగు తిరుపతమ్మ తిరుపతమ్మ సర్పంచిగా పదవి బాధ్యతలు నిర్వహించుచున్నది గ్రామ ప్రజలకు హితోదకంగా మెరుగైన సేవలు అందించడంలో ఘనసీయంగా చెప్పవచ్చును పేద ప్రజలంటే మురళీకృష్ణ కు అమిత మక్కువ వైద్య వృత్తితోపాటు తనకు తోచిన విధంగా తనకు తోచిన విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనేది తన ముఖ్య ఉద్దేశం ఈ నూతన గృహప్రవేశ వేడుకల్లో వచ్చిన బంధువులను మిత్రులను విచారించుటలో దిబ్బమడుగు వెంకటేశ్వర్లు నాని ప్రముఖ పాత్ర వహించారు గృహప్రవేశ వేడుకల్లో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ పెరుగు వెంకటేశ్వర్లు ప్రసాద్ శ్రీధర్ పి యోగేష్ కిరణ్మయి కానిస్టేబుల్ బాల గురవయ్య వార పెరుగు వెంకటేశ్వర్లు ప్రసాద్ శ్రీధర్ పి యోగేష్ కిరణ్మయి కానిస్టేబుల్ బాల గురవయ్య వారి సతీమణి మహేశ్వరి మాజీ డిసిఎంఎస్



చైర్మన్ బేరం వెంకటేశ్వరరెడ్డి ఏరువారిపల్లె వైసిపి నాయకులు బ్రహ్మారెడ్డి శ్రీను దాసరి మురళి డాక్టర్ నాయి రసూల్ చెనికల శీను తదితర బంధుమిత్రులు సత్యనారాయణ స్వామి వ్రతం వేడుకల్లో పూజలు నిర్వహించారు

# పారిశుద్ధ్య పనులను చేపట్టిన టిడిపి నేతలు




కనిగిరి : ప్రజలకి చేరువ
పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి అన్నారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కనిగిరి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కొత్తూరు , బీసీ కాలనీలో తుఫాన్ కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సైడ్ కాలవలు, డ్రైనేజీలు అస్తవ్యస్తంగా తయారవడంతో పారిశుద్ధ కార్మికుల చేత శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిష్కారం శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రతిఒక్కరు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇంట్లో వచ్చే చెత్తను సైడ్ కాలువలలో వేయవద్దన్నారు. ప్రతిరోజు తమ ఇంటికి ముందుకు వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పిల్లి కిరణ్ రెడ్డి, టిడిపి నాయకులు ఉండేల శ్రీనివాస్ రెడ్డి స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి

పొన్నలూరు : ప్రజలకి చేరువ
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొన్నలూరు మండలంలోని ఇప్పగుంట ,పెద్ద వెంకన్న పాలెం గ్రామాలలో చెరువులను శనివారం మండల అభివృద్ధి అధికారి సుజాత, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చెరువులలో నీటిమట్టాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. చెరువుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చెరువు కట్టను పరిశీలించి ప్రతిష్టంగా ఉన్నాయని తెలిపారు. ఎప్పటికప్పుడు చెరువులను పరిశీలించి భద్రత ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు. కార్యక్రమములో పంచాయితీ సెక్రటరీ లు నారాయణ, భారతి, వెంకటేశ్వర నాయక్ , ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ఇండస్ట్రియల్ విజిటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ కార్యక్రమం




**వెలిగండ్ల : ప్రజలకి చేరువ**
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ గౌసియా బేగం అధ్యక్షతన ఇండస్ట్రియల్ విజిటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ పై కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా కనిగిరిలోని సంగం డైరీ ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఒకేషనల్ ట్రైనర్ యన్. రాంబాబు విద్యార్థినీ, విద్యార్థులకు ఇండస్ట్రియల్ గురించి అవగాహన కల్పిస్తూ ఇందులో భాగంగా ఒకేషనల్ కోర్సువల్ల యువతకు, ఉపాధి అవకాశాలుమెరుగుపడతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిటింగ్ లో పాలు పర్సంటేజ్, శుద్ధి చేసే విధానం తో విద్యార్థిని విద్యార్థులతో కలిసి సంగం డైరీ లో వీక్షించడం జరిగినది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలను సందర్శించిన మండల అభివృద్ధి అధికారి





**పొన్నలూరు : ప్రజలకి చేరువ**
మండలంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన ( PMAGY) క్రింద ఎంపిక కాబడిన ఉప్పలదిన్నె గ్రామ పంచాయతీని శనివారం ఎంపీడీవో సుజాత సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఉప్పలదిన్నె గ్రామపంచాయతీకి సాంఘిక సంక్షేమ శాఖ నుండీ 20 లక్షల మంజూరు కాగా విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ లో భాగంగా గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొండ్రగుంట శ్రీనివాసరావు , పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్ బారి , నారాయణ , సచివాలయము సిబ్బంది , ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై కోటయ్య





**పెద్ద చెర్లోపల్లి : ప్రజలకి చేరువ**
ఎస్పీ ఆదేశాలు మేరకు, పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం పెద్ద చెర్లోపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు కస్తూర్బా గాంధీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నందు ప్రతిరోజు జరిగే కార్యక్రమాల గురించి పోలీస్ స్టేషన్ లో ఉండే రికార్డ్స్, కంప్యూటర్స్, సీసీ కెమెరాలు, విహెచ్ఎఫ్ సెట్ ఆయుధాలు గురించి వారికి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు సమాజంలో నైతిక విలువలతో ముందుకు వెళ్లాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై జి కోటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**కనిగిరి :( ప్రజలకి చేరువ)**
ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. శనివారం డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి రక్త పరీక్షలు వాటర్ ఫిల్టర్ డయాలసిస్ కేంద్రంలో జరుగుచున్న తీరును పరిశీలించారు. అనంతరం డయాలసిస్ కు వచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదునాతన పరికరాల ద్వారా కిడ్నీ బాధితులు వైద్య సేవలు అందించాలన్నారు. రోగులకు ఎలాంటి ఆసౌకర్యం లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. డయాలసిస్ కేంద్రంలో రోగులకు వైద్యులు అనుసంధానకర్తలుగా ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్చరించారు. ప్రస్తుతమున్న డయాలసిస్ కేంద్రం స్లాబ్ పెచ్చేలూడి ప్రమాదవ శాత్తులో ఉన్నది. కనుక ప్రభుత్వ వైద్యశాల మేడపై నూతనంగా నిర్మించబడుచున్న డయాలసిస్ కేంద్ర రూములను త్వరగా పూర్తిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు వెంకటేశ్వర్లు సుమైర్ మురళి పాల్గొన్నారు.

# రచ్చబండ క్రమంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కందుకూరు : ప్రజలకి చేరువ**
పట్టణంలోని 10 వ వార్డు లో రచ్చబండ కార్యక్రమంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో. కందుకూరు పట్టణం లోని 10వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆవార్డులోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం 10 వ వార్డ్ అధ్యక్షులుగా సయ్యద్ తాహిర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, కూరపాటి వెంకట్రామిరెడ్డి, తల్లపనేని గోపి,షేక్ రహీం, దేవిశెట్టి రాజేష్, కానాల శివప్రసాద్, శ్రీరామ



కుమారస్వామి,జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు, మల్లిబోయిన శివకృష్ణ,షేక్ ఉస్మాన్, ఖాదర్బాషా, తమీమ్, నజీర్, ఖాజా హుస్సేన్, కొండేటి కరుణాకర్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**కందుకూరు : ప్రజలకి చేరువ**
గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టు నిండుకుండలా ఉందని ప్రాజెక్ట్ అధికారులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టును పరిశీలిస్తూ నీటిమట్టాన్ని చూస్తూ ఉండాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. శనివారం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం నుంచి పడుతున్న వర్షాలకు ప్రాజెక్ట్ పూర్తిగా నిండు వచ్చిందని



రైతులకు ఈ సంవత్సరం సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు నీటిని విడుదల చేయాలని అదేవిధంగా మరల తుఫాను ఉందని అధికారులు చెబుతున్నారు కాబట్టి ప్రాజెక్టు అధికారులు అప్రమత్తంగా ఉండే ప్రాజెక్టు ఎటువంటి నష్ట రాకుండా చూడాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టుకు సంబంధించిన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించి ప్రాజెక్టుకి ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆనంద్ మోహన్, నాయకులు డి బాబురావు, కే హరిబాబు, డి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ కార్మికుల బైక్ ర్యాలీ

**(కనిగిరి ప్రజలకు చేరువ)**
మునిసిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎఐటీయుసి నియోజకవర్గ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి అన్నారు. ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శనివారం మునిసిపల్ యూనియన్ నాయకులు నాసర్ అధ్యక్షతన పట్టణంలోని ప్రధాన వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ 2023సంవత్సరంలో సమ్మె సందర్భంగా మునిసిపల్ ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం మునిసిపల్ కార్మికులకు కనీసవేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్నారు. కార్మికుల, ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలను అమలు చేయాలన్నారు. జనాభా కనుగుణంగా కార్మికులను పెంచి కార్మికుల పని ఒత్తిడి తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు ఖాసింవలి, పుట్టా సుబ్బారావు, మునిసిపల్ నాయకులు అశోక్, ఖాదర్ వలి, కిరణ్,




మస్తాన్, తాజుద్దీన్, పవన్, రత్తయ్య, మధు, ఐజక్, సుధాకర్, యెషయ్య, శేఖర్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్





**కనిగిరి : ప్రజలకు చేరువ**
పార్టీ కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అన్నారు. పట్టణములోని శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డు కేఎస్ఎస్ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ వార్డులో ఎలాంటి సమస్యలున్న వెంటనే తెలియపరిస్తే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. అంతేకాకుండా రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కేఎస్ఎస్ సభ్యులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చిరంజీవి తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి టౌన్ కేసెస్ ఇంచార్జ్ షరీఫ్ క్లస్టర్ ఇంచార్జ్ షేక్ రెహమాన్ వార్డు అధ్యక్షులు బొగవరపు సద్గురు కేఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు